

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం 9 ఏప్రిల్ 2025 7 పేజీలు




ధాన్యం సేకరణ ప్రక్రియను

# వేగవంతం చేయాలి

## - కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటది వెంట మిల్లులకు చేర్చాలి

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ధర్పల్లి మండలం హొన్నాజీపేట్, ధర్పల్లి, సిరికొండ మండలం చిన్నవాల్గోట్ గ్రామాలలో ఐకేపీ మహిళా సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో కొన సాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రోజు వారీగా ఎంత ధాన్యం సేకరిస్తున్నారు, రైస్ మిల్లులకు ఎన్ని లోడ్ ల లారీలు వెళ్తున్నాయి, ట్రక్ షీట్లు వెంటవెంటనే తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేస్తున్నారా, తూకం యంత్రాలు, గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, గ్రెయిన్ క్యాలీపర్లు సరిపడా అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి పోయే అవకాశం ఉన్నందున (మిగతా 2లో)



# ప్రజల ప్రాణాలతో చెలగాటమా!

## - ఆగ్రహం వ్యక్తం చేసిన పోచారం

**సూర్య- బాన్సువాడ**



కల్తీ కల్లు తయారుచేసే వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని, ప్రజల ప్రాణాలతో చెలగాటమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురై బాన్సువాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి మంగళవారం ఆయన పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులపై వైద్యుల చేత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్తీ కల్లు తాగి సుమారు 60 మంది అ స్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని, ఇలాంటి కల్లు తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొ న్నారు. మత్తుమందుతో ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుందని, కల్తీ కల్లు జోలికి వెళ్లొద్దని సూచించారు. ఘటన జరిగిన రోజు స్థానిక నాయకులు అందుబాటులో ఉండి బాధితులకు వైద్యం అందేలా చర్యలు చేపట్టారని, కాసుల బాల రాజు రాత్రి వరకు (మిగతా 2లో)



ఇద్దరు బాలురు కనిపించకుండా పోయిన

# కేసులో వెంటనే చర్యలు

## - మిస్సింగ్ కేసును 18 గంటలలో ఛేదించిన బిర్కూర్ పోలీసులు

## - అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి, బిర్కూర్**

కామారెడ్డి జిల్లాలోని బిర్కూర్ మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల నందు ఎనిమిదో తరగతి చదువుతున్న ఇద్దరు బాలురు తేది 07.04.2025 నాడు ఉదయం 9 గంటల నుండి కనిపించకుండా పోగా (మిగతా 2లో)





సంపన్నులతో సమానంగా పేదలకు

# సన్నబియ్యం పథకం

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సంపన్నులతో సమానంగా పేదలకు సన్న బియ్యంను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా గాంధారి మండలం పెద్ద గుజ్జూర్ తాండా లో బానోత్ సోఫీ, వినోద్ ఇంట్లో కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సన్నబియ్యం పథకం క్రింద పేద కుటుంబాలకు కూడా (మిగతా 2లో)



వ్యాపారస్తులు రాత్రి పదిన్నార దాటితే

# షాపులు మూసి వేయాలి, లేదంటే జైలుకే

## - పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ నగరంలోని వ్యాపారాలు చేసుకునే వారు రాత్రి 11గంటల తర్వాత కూడ తెరచి ఉంచారు స్వయంగా రాత్రి వేళ గస్తీ తిరిగిన పోలీస్ బాస్ ఈ విషయమై ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్ఎచ్ వో,లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత యజమానులపై కేసులు నమోదు (మిగతా 2లో)



# ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

జాప్యానికి తావు లేకుండా కొనుగోళ్లను వేగంగా చేపట్టాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అవసరమైతే హామీలీల సంఖ్యను పెంచాలని, ధాన్యం రవాణాకు సరిపడా లారీలను సమకూరుస్తామని తెలిపారు. 17శాతానికి లోబడి తేమ ఉన్న ధాన్యాన్ని రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం జరిపెంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపన కాకుండా, రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని హితవు పలికారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యాన్ని వెంటవెంటనే అన్ లోడ్ చేసుకుంటున్నారా లేదా అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ట్రక్ షీట్లు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలకు అందించేలా పర్యవేక్షణ జరపాలన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా, జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో 700 పైచిలుకు కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుపుతున్నామని, వీటిలో 250 వరకు కేంద్రాలను మహిళా సంఘాలకు కేటాయించామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం సేకరణ కోసం వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో ఈ సీజన్ లో ఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఇద్దరు బాలురు కనిపించకుండా పోయిన కేసులో వెంటనే చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**

నిన్న సాయంత్రం 6 గంటలకు బీర్కూర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా బీర్కూర్ ఎస్ హెచ్ ఓకేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి వెంటనే మిస్సింగ్ బాలుర కోసం వెతకడం ప్రారంభించారు. బిర్కూర్ పోలీసులు మిస్సింగ్ అయిన బాలుర ఆచూకీ తెలుసుకొనుట కొరకు అన్నిరకాల సమాచారాలను సేకరిస్తూ, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సమన్వయంతో సాగిన నిరంతర శోధనా ప్రయత్నాల్లో మిస్సింగ్ అయిన ఇద్దరు బాలురులను 18 గంటల వ్యవధిలోనే గుర్తించడం జరిగింది . బాలురను సురక్షితంగా గుర్తించి ఆందోళనకు గురి అవుతున్న వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. మిస్సింగ్ బాలురను అతి తక్కువ సమయంలో బీర్కూర్ పోలీస్ లు సమన్వయంతో చాకచక్యంగా వ్యవహరించి మిస్సింగ్ అయిన బాలురులను గుర్తించి, సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చడముతో బిర్కూర్ పోలీసులను జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.

**విద్యార్థులను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన బీర్కూర్ పోలీసులు..**

**సూర్య,బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలో బీసీ గురుకుల పాఠశాలకు చెందిన విశాల్, చరణ్ అనే విద్యార్థులు సోమవారం రాత్రి పాఠశాల నుండి తప్పిపోయిన సంఘటనలో మంగళవారం రోజు బీర్కూరు పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే జ్యోతిబాపూల పాఠశాలకు చెందిన బీర్కూర్ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులకు చెప్పా పెట్టకుండా రాత్రి సమయంలో పాఠశాల నుండి పారిపోవడం జరిగింది.కంగారు పడిన ఉపాధ్యాయులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం తో తల్లి దండ్రులు లతో పాటు పోలీసులు గాలింపు చేపట్టడంతో మంగళవారం రోజు ఉదయం కిష్టా పూర్ గ్రామంలో విద్యార్థుల ఆచూకీ తెలియ డంతో బీర్కూరు పోలీస్ స్టేషన్లో పోలీసులు విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగించారు. విద్యార్థుల ఆచూకీ తెలియడంతో గ్రామస్తులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు . ఇలాంటి సంఘటనలు జరగ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని ఎస్సై రాజశేఖర్ అభినందించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరత గతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించా లన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. సిరికొండ మండలం చిన్నవాల్గోట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబా లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని కలెక్టర్ ఆరా తీశారు. లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా, వాటిని సకాలంలో పూర్తి చేసుకునేలా కృషి చేయాలని సూచించారు. గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని లబ్ధిదారులు గుర్తిస్తూ, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకనూ అర్హులైన వారు ఎవరైనా తప్పిపోయే ఉంటే, అలాంటి వారిని గుర్తించి మంజూరీ పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి, వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, స్థానిక అధికారులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**సూర్య రెంజల్ :**

నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకునేందుకై సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ, ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. రెంజల్ మండలంలోని బోర్గం గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైన వాటిని అందజేశారు. లబ్ధిదారులకు సీఎం సహాయనిధి మంజూరు కావడంతో లబ్ధిదారులకు చేతుల మీదుగా అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రజలకు అనారోగ్యాలకు కుటుంబాలకు చేదోడుగా ఉండేందుకై ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ సుమన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ మొహీనోద్దీన్, డైరెక్టర్ కురుమే శ్రీను, కాంగ్రెస్ జిల్లా,మండల నాయ కులు సాయ రెడ్డి, ధనుంజయ్, జావిద్,కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏంఎల్ రాజు, బోధన్ -రెంజల్ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కార్తీక్, కిరణ్, నాయకులు ఇంద్రారెడ్డి, సాయిలు, గంగాధర్, రామచందర్, పోశెట్టి, రాకేష్, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ప్రజల ప్రాణాలతో చెలగాటమా!

**(మొదటి పేజీ తరువాయి)**

ఆసుపత్రిలోనే ఉన్నారన్నారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కల్తీ కల్లు కూడా డ్రగ్స్ లో భాగమేనని, ప్రజలు ఇలాంటి కల్తీ కల్లుకు దూరంగా ఉండాలని సూచించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆస్పత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మి, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి ఏజాజ్ పాల్గొన్నారు.

# వ్యాపారస్తులు రాత్రి పదిన్నార దాటితే షాపులు మూసి వేయాలి, లేదంటే జైలుకే

**(మొదటి పేజీ తరువాయి)**

చేయాలని సూచించారు. ఆయన ఆదేశాలతో పలువురిపై కేసులు నమోదు చేశారు. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టగా పలువురికి రెండురోజుల చొప్పున జైలు శిక్ష పడటం గమనార్యం. ఈ ఘటనతో మిగితావారు షాక్గురి అయ్యారు. రాత్రి వేళలో పోలీస్ సైరన్ మొగగానే దుకాణాలను మూసివేస్తున్నారు. రాత్రి సమయంలో నిర్జీత గడువు దాటినా తర్వాత వ్యాపారాలు నిర్వహించేవారిపై నిఘా పెంచేందుకు వీలుగా సీపీ సాయి చైతన్య పక్కాగా వ్యవహరిస్తున్నారు.ఇందు కోసం సిబ్బందిని రంగంలోకి దించి వారితో ఫోటోలు తీయుస్తున్నారు. అనంతరం వాటిని సంబంధిత ఎస్ ఎచ్ హెూ లకు పంపి పక్క ఆధారాలతో కేసులు నమోదు చేస్తున్నారు. దింతో న్యాయపరంగా హెూటల్ నిర్వాహకులు, తప్పించుకోవడానికి వీలు లేకుండా పోయింది. ప్రత్యేకించి రాత్రివేళల్లో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు సీపీ ఈ మేరకు చర్యలు చేపట్టినట్లు తెలుస్తుంది.

# సంపన్నులతో సమానంగా పేదలకు సన్నబియ్యం పథకం

**(మొదటి పేజీ తరువాయి)**

పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సన్న బియ్యం పేదలకు అందించాలనే ఉద్దేశ్యంతో అర్హత గల ప్రతీ ఒక వ్యక్తికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. సన్న బియ్యం అన్నం ఎలా ఉంది, కుటుంబం లోని వ్యక్తుల సంఖ్య, ప్రతీ నెల ఎన్ని కిలోలు వస్తున్నవి అని అడిగి తెలుసుకున్నారు. బానోత్ వినోద్ మాట్లాడుతూ ప్రతి నెల 30 కిలోలు వస్తున్నవని, గతంలో దొడ్డు బియ్యం వస్తే ఎవరం కూడా తినేవాళ్ళం కాదని, సన్నబియ్యంతో కుటుంబం లోని ప్రతీ ఒక్కరం తింటున్నాం అని తెలిపారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ , ఇతర అధికారులు భోజనం చేశారు. అనంతరం కుటుంబ ఆర్థిక పరిస్థితి, పిల్లల చదువు, వ్యవసాయ పనులు, రాబడి తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. తనకు బోర్ వెల్ మంజూరుకు సమస్య ఏర్పడిందని సమస్య పరిష్కరించాలని బానోత్ వినోద్ కలెక్టర్ ను కోరారు. సమస్య పరిష్కరించాలని ఆర్డీఓ ను కలెక్టర్ సూచించారు. మండలంలో రేషన్ కార్డుల సర్వే పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, ఎంపీడీఓ రాజేశ్వర్, తహసీల్దార్ రేణుక చౌహాన్, మండల పరిషత్ అధికారి, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు రైతులకు సేవలను అందించుటకు సహకార సంఘాల పునర్వ్యస్థీకరణ

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సహకార సంఘాల ద్వారా ప్రజలకు, రైతులకు సేవలను అందించుటకు సహకార సంఘాల పునర్వ్యవస్తీకరించుటకు జిల్లా సహకార అభివృద్ధి కమిటీ నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ , అధ్యక్షులు ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా సహకార కమిటీ సమావేశం జరిగినది. జిల్లాలో 10 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటు చేయుటకు కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. తదుపరి ఇట్టి ప్రతిపాదనలు రాష్ట్ర స్థాయి కమిటీకి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సురేందర్, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

## - ఉర్దూ అకాడమీ చైర్మన్ -జిల్లా గ్రంథాలయ చైర్మన్

**సూర్య రెంజల్**

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారతీయులైన ప్రతి ఒక్కరిది అని ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హుందన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డిలు అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలో గత వారం రోజుల నుండి జరుగుతున్నటువంటి జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అనే కార్యక్ర మంలో భాగంగా పాదయాత్రను రెంజల్ మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నాయకుల కార్యకర్తల తో కార్యక్రమాన్ని విజయంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయునిపై ఉందని, బిజెపి తెరవెనుక రాజ్యాంగాన్ని



మార్చే పనిలో ఉందని, కుల మతాల పేరిట విధ్వంసాలు సృష్టించడానికి రెచ్చగొడుతూ, అల్లర్లను సృష్టించడానికి సిద్ధమవుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు భారతదేశంలో సమాన హక్కులు కల్పించేందుకు రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు. బిజెపి అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తూ, బీసీ,ఎస్సీ, మైనారిటీలపై వివక్షతను చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఇన్చార్జి సుమన్, సింగల్ విండో చైర్మన్ మోహినోద్దీన్, డైరెక్టర్ శ్రీను, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, బోధన్ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు కార్తీక్, మండల యూత్ అధ్యక్షులు కిరణ్, మాజీ ఎంపీటీసీ కవిత,కాంగ్రెస్ మండల నాయకులు గుజ్జుల సాయరెడ్డి, జవిదోద్దిన్, ధనుంజయ్,సాయిబాబా గౌడ్, సిహెచ్ రాములు, నరసయ్య, హాజీ ఖాన్, ఇంద్రారెడ్డి, బాబునాయ క్, లచ్చవార్ నితిన్, లక్ష్మణ్, గంగాధర్, కిషన్, నరసయ్య, కుదూస్,శంకర్, సురేష్ పటిల్, శ్రీకాంత్, యోగేష్ పటిల్, అనిల్, సాయగౌడ్, పోశెట్టి, అంజాగౌడ్,సద్దాం, సాయిలు, రాకేష్, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, పోచయ్య, రామ్చందర్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన

# పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ మండల కేంద్రం తో పాటు వడ్డేపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, తహసిల్దార్ బిక్షపతి లతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ కొనుగోలు కేంద్రాలు ఐకెపి డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగనున్నాయి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పా టు



చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని రైతులకు సూచించారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయలను బోనస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ధాన్యం విక్రయించిన తర్వాత రెండు మూడు రోజుల్లోనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్, మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్, గ్రామ సంఘం అధ్యక్షురాలు శారద, కైరున్ బి, లతోపాటు డ్వాక్రా సంఘాల మహిళలు, గాండ్ల రమేష్, అనీష్ జమీల్, రాజు, రాము రాథోడ్, బంగ్లా ప్రవీణ్, బాలయ్య, ఐకెపి సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం - డిఇఓ

**సూర్య- బిక్కనూర్**




రేపటినుండి 9వ తరగతి వరకు జరగనున్న వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాధికారి రాజు చెప్పారు. మంగళవారం మండల కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లా డుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని పరీక్షలు రాయాలని సూచించారు. పాఠశాలలలో విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు వివరించా రు. అంతకుముందు పాఠశాల ఆవరణలో వార్షికోత్స వాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఎంఈఓ రాజ గంగారెడ్డి మాట్లాడుతూ పీఎంశ్రీ కార్యక్రమంలో భాగంగా పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, సెక్టోరియల్ అధికారులు వేణుగోపాల్, రమణ రావు, నాగేందర్, రమేష్ కుమార్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నర్వలో రసవత్తరంగా కొనసాగిన కుస్తీ పోటీలు

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో కుస్తీ పోటీలు మంగళవారం రసవత్తరంగా కొనసాగుతాయి. ఈ కుస్తీ పోటీల్లో జిల్లా నుండే కాకుండా, పక్క జిల్లాల నుండి మల్లయోధులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతిగా డబ్బులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గొట్టం నరసింహులు, గొల్ల గోపాల్, రాములు, గొల్ల రాజు రాజేశ్వర్ గౌడ్, సతీష్ దొర, బాల్ రాజ్ లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

### వీరన్న గుట్టలో ఐడిసిఎంఎస్

## ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య రెంజల్**



రైతులు ఆరుగాలం పండించిన పంటను దళారులకు విక్రయించి, మోసపోవద్దని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ సూచించారు. మండలంలోని వీరన్న గుట్ట లో ఐడిసిఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రైతులకు మద్దతు ధరను కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, రైతులు పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. మహిళా సమైక్య సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో గ్రామాలలోని రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. మద్దతు ధరను ఏ గ్రేట్ రకానికి 2320 రూపాయలు, సన్న రకానికి 2300 రూపాయలను ఇవ్వడం జరుగుతుం దని, కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో కొనుగోలు చేసిన వడ్ల కు బోనస్ ను కూడా ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గణేష్ నాయక్, అశోక్ సెట్, నాయకులు సాయ రెడ్డి, వినోద్, రామ్ చందర్,బు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు ఉన్నారు.

## పీఎం విశ్వకర్మ కిట్లు అందజేత

**సూర్య రెంజల్**



పీఎం విశ్వకర్మ పథకంలో దరఖాస్తులు చేసుకొని ట్రైనింగ్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు కిట్లను అందజేసినట్లు నాయకులు బుజ్జి, ముఖీద్ లు తెలిపారు. మంగళవారం మండలంలోని పేపర్ మిల్ గ్రామంలో ఈ సేవలో కేంద్రంలో గత కొన్ని నెలల క్రిందట సుమారు 200 మంది పీఎం విశ్వకర్మ యోజన పథకంలో నమోదు చేసుకోవడం జరిగిందని అందులో సుమారు 70 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరగక వారికి చేతివృత్తుల పనులు చేపట్టుకునేందుకై పోస్ట్ ఆఫీస్ ద్వారా మరియు నవత ట్రాన్స్పోర్ట్ ద్వారా పని చేసుకునేందుకై సామాగ్రి అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరాజ్, ఆవేజ్, బషీర్, అజాస్,నసీర్, జుబేర్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సరఫరా లో అంతరాయము

### - ఏడీఈ, చంద్ర శేఖర్.

**సూర్య- మోపాల్**




నిజామాబాద్ నగరంలోని వినాయకనగర్, సబ్ స్టేషన్ పార్దిలో రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయము ఏర్పడుతుందని ఏడీఈ చంద్ర శేఖర్ తెలిపారు. ఇందులో బాగాంగా పద్మ నగర్, రోడ్డు నెంబర్ వన్, హనుమాన్ నగర్, యాదగిరి బాగ్, త్రిమూర్తి వెనకాల గల్లీ, కోట గల్లీ, నకాష్ గల్లి, సదుల్ల దర్గా, ఆర్య సమాజ్, సిర్నాపల్లి గడి, ప్రాంతాల్లో కరెంట్ ఉండదని అన్నారు. అలాగే దొబిగాట్, గిసంగి కాలనీ, తెలంగాణ తల్లి,విగ్రహం, భీమారాయ టెంపుల్, 100 ఫిట్ రోడ్, ఆకుల పాపన్న రోడ్డు, గణేష్ కాలనీ, అశోక అపార్ట్మెంట్, సాయి కృష్ణ నగర్, కాశి నగర్,ప్రాంతాల్లో ఉదయం 9.30 గంటలనుండి 12.30వరకు అంతరాయము ఉంటుందని పెర్కన్నారు.విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**సూర్య మోర్తాడ్**



పేద ప్రజల పెన్నిధి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మోర్తాడ్ లో జరుపుకోవడం ఆనందంగా ఉందని జిల్లా కార్యదర్శి గిర్మాజి గోపి అన్నారు. మండల కేంద్రంలో మానాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గిర్మాజి గోపి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొని జన్మదిన వేడుకలను కన్నుల పండుగలా జరుపుకున్నారు. అనంతరం గోపి మాట్లాడుతూ మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రారంభం నుండి పేద నిరుపేదల సంక్షేమం వారి అభివృద్ధి పైనే దృష్టి పెట్టడం వల్లే ఈనాటికి పేదల గుండెల్లో మరిచిపోలేని ముద్ర వేసుకున్నాడని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏ ప్రాంతానికి వెళ్లిన మోహన్ రెడ్డి కి ప్రతి ఒక్కరు నిరాజనాలు పలుకుతారని స్పష్టం చేశారు. అందుకే ప్రజల మన్ననాలు పొందిన మోహన్ రెడ్డి ఎప్ప టికి, ఇప్పటికి దిన దిన అభివృద్ధి చెందుతూ, కాంగ్రెస్ పార్టీ ఆశయం కోసం కష్టపడుతూ పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకునే ఏకైక నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రబాబు, గుండేటి భూమారెడ్డి, ఆడెపు గంగ ప్రసాద్, జక్కం అశోక్, పుప్పాల అశోక్, తోపారం నీరజ్, రాజేశ్వర్, చొక్కాయి గంగారెడ్డి, గిర్మాజీ గంగాధర్, మనోజ్, నజీర్, సతీష్, రవి, రాజ్ కుమార్, సుధీర్, కొమిరే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### వరి ధాన్యపు కొనుగోలు

## కేంద్రాలను ప్రారంభించిన సొసైటీ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ పరిధిలోని కంచర్ల, ఇసన్నపల్లి, భాగీర్తీ పల్లి, పెద్దమల్లారెడ్డిలో మంగళవారం సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలాగోని రాజా గౌడ్ ఆయా గ్రామాలలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొను గోలు కేంద్రాలలోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు. మండలంలోని పెద్ద మల్లారెడ్డి పరిధిలో మొట్టమొదటిగా వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శోభ, ఏఈఓ లతా, సొసైటీ డైరెక్టర్లు సూరం కిష్టయ్య, మహిపాల్ రెడ్డి, సొసైటీ సీఈవో మోహన్ గౌడ్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# శ్రీరాముని ఆలయ నిర్మాణం కోసం విరాళాలు

సూర్య మోర్తాడ్

మండలం పరిధిలోని సుంకేట్ గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ రాముని ఆలయ నిర్మాణం కోసం మంగళవారం దాతల నుండి విరాళాలు సేకరించారు. స్వచ్ఛందంగా ముందు కొచ్చిన దాతలు తమ వంతుగా ఆలయ నిర్మాణంలో సహాయ సహకారాలు అందించడం కోసం ముందుకు వచ్చారు. సేకరించిన విరాళాలను రామాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఒక్క రోజే సుమారు 67 వేల రూపాయలకు పైగా విరాళాలు వచ్చినట్లు చెప్పారు. మా గ్రామంలో శ్రీ రాముని ఆలయ నిర్మాణం కోసం



విరాళాలు సేకరిస్తున్న విషయం తెలియగానే, రామభక్తులు, గ్రామస్తులు వారికి వారే వచ్చి వారికి తోచినంతగా విరాళాలు ఇస్తున్నారన్నారు. గ్రామస్తుల ఆదరాభిమానాలతో, శ్రీ రామ భక్తుల సహకారంతో, శ్రీ రాముని ఆలయ నిర్మాణం తొందరలోనే పూర్తి చేస్తామన్నారు. కాగా ఈరోజు విరాళాలు ఇచ్చినవారు మాట్లాడుతూ మా గ్రామంలో శ్రీరాముని ఆలయ నిర్మాణం చేపట్టడం మాకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ మహోత్తరమైన కార్యక్రమాన్ని రామభక్తులు చేపట్టినందుకు కమిటీ సభ్యులకు విరాళాలు అందజేసిన దాతలు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ రాముని ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, శ్రీ రాముని కృపకు పాత్రులు కావాలని కమిటి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నవీన్ గౌడ్, బద్దం ప్రశాంత్, మరియు విరాళాలు అందించిన వారిలో కడారి రవి, కోమన్ పల్లి ప్రవీణ్, లక్ష్మణ్, సచిన్, సాయి, బాలు, శ్రీనివాస్, ప్రశాంత్, అర్చకులు కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్

సూర్య నిజాంసాగర్

రైతులు పరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున అన్నారు. మంగళవారం వడ్డేపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని



ఆయన రైతులకు సూచించారు. ఈ కొనుగోలు కేంద్రం డ్వాక్రా మహిళా సంఘాల గ్రామ సంఘం ఆధ్వర్యంలో కొనసాగనుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్, మండల ఐకెపి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ సంధ్యారాణి పండరి, మాజీ ఉప సర్పంచ్ బొజ్జ అంజయ్య,, సి సి సాయిలు, గ్రామ సంఘం అధ్యక్షురాలు కైరున్ బి, రోజా, సాలె గంగాధర్, డి సాయిలు, బాబా గౌడ్, ఎముల సాయిలు, రవీందర్ గౌడ్, రమేష్, మంగళి జైపాల్, మోహన్ రెడ్డి, ఐకెపి కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మణ్, లతోపాటు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## మానాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

సూర్య వేల్పూర్

తెలంగాణ రాష్ట్ర సహకార కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వేల్పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్య కర్తలు



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి కేక్ కట్ చేసి సంబరాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంక్సాపూర్ బుట్టి మధు, ఆత్మారాం, గంగ మోహన్, బైరి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాచాపూర్ లో ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

సూర్య- బిక్కనూర్

మండలంలోని కాచాపూర్ గ్రామ శివారులో మండల వైద్యాధికారి యెమిమా ఆదేశాల మేరకు ఉపాధి హామీ కూలీలకు ఆశా కార్యకర్త ఇందిరా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను మంగళవారం పంపిణీ చేశారు. వేసవి కాలాన్ని



దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ నివారణకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఎంతో ఉపయోగపడతాయని ఆశా కార్యకర్త తెలిపారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను నీటిలో కలుపుకొని ప్రతినిత్యం తాగాలని సూచించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో ఆశా కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

## 100 డయల్ మిస్ యూస్, రెండు రోజుల జైలు శిక్ష

సూర్య మాక్లూర్

మండల కేంద్రానికి చెందిన మొద్దు గంగాధర్ తండ్రి స్వామి అనే వ్యక్తి తగిన మైకంలో 100 కు ఫోన్ చేసి పోలీసుల సమయాన్ని వృధా చేసినందున అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జహాన్ ముందు హాజరు పర్చగా అట్టి వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## గ్రామాల్లో కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలు

సూర్య నిజాంసాగర్

మండలంలోని వెలగనూరు, మంగళూరు, నర్సింగ్ రావు పల్లి, వడ్డేపల్లి, జక్కాపూర్ మల్లూరు గ్రామాల్లో కాంగ్రెస్




నాయకులు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం పేరిట రాజ్యాంగ పరిరక్షణ యాత్ర లో భాగంగా మంగళవారం గ్రామాల్లో కాంగ్రెస్ నాయ కులు ర్యాలీలు నిర్వహించారు. ఈ యాత్ర లో రాజ్యాంగాన్ని పరిరక్షిం చాలంటూ, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అంటూ నినాదాలు చేశారు, ఈ ర్యాలీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలే మల్లి కార్జున్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, పండరి, అజయ్ రెడ్డి,గాండ్ల రమేష్, అనీష్ జమీల్, జగన్, బంగ్లా ప్రవీణ్, లతోపాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడిబిలోలి లో చలివేంద్రం ప్రారంభం

సూర్య రెంజల్

మండలంలోని తాడి బిలోలి గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించడం సంతోషకరమని



ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బన్ హుందన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డిలు అన్నారు. మంగళవారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు యోగేష్ పటిల్ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయటంతో వారు ప్రారంభించారు. గ్రామ ప్రధాన చౌరస్తా కూడలి వద్ద వేసవికాలంలో ప్రజలకు ప్రయాణికులకు దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ కాంగ్రెస్ నాయకుల సహకారంతో ఏర్పాటు చేయటం అర్హనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల ఇంచార్జ్ సుమన్, నాయకులు గుజ్జల సాయారెడ్డి, నరసయ్య, లక్ష్మణ్, సురేష్, కిషన్, గంగాధర్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన

### - కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన



సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి లో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ యాత్ర

సూర్య నిజాంసాగర్

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి



మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ పేరిట గ్రామంలో ని వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలోభాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజాపండరి, ఉపసర్పంచ్ బొజ్జ అంజయ్య, మాజీ విద్యా కమిటీ చైర్మన్ షేక్ ముజీబ్, సాలె నరేష్, మోహన్ రెడ్డి, బాబా గౌడ్ రవీందర్ గౌడ్, గాండ్ల పండరి, సమీర్, కృష్ణ, సాయిలు లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

సూర్య- బిక్కనూర్

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1978-79 సంవత్సరపు 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళ



వారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకే చోటుకు చేరుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమ స్నేహితుడు పురం రాజమౌళి పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గౌరీ శంకర్, లక్ష్మీనారాయణ, రమేష్ పూర్వ విద్యార్థులున్నారు

## డ్రైవర్ పై కేసు నమోదు

సూర్య- నవీపేట్:

లారీ తో ఢీ కొట్టి వ్యక్తిని గాయపరిచిన డ్రైవర్ పై కేసు నమోదు చేశామని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కోయిలకుంట్ల గ్రామం, మండలం, కర్నూల్ జిల్లాకు చెందిన షేక్ ఇక్బాల్ హుస్సేన్ భాష (46) నవీపేట్ లో నివాసం ఉంటూ బినోల క్రషర్ లో బ్లాస్టింగ్ వర్క్ చేస్తాడు. రోజు మాదిరి మంగళవారం ఉదయం వాకింగ్ కు వెళ్లి వస్తుండగా నందిపేట్ వైపు నుండి నవీపేట్ వస్తున్న అశోక్ లేలాండ్ మినీ ట్రక్ వెనక నుండి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న షేక్ హుస్సేన్ 108 అంబులెన్స్ కు కాల్ చేయగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతివేగంగా వాహనాన్ని నడిపి ప్రమాదానికి కారణమైన సాయి కుమార్ పైన కేసు నమోదు చేసి విచారణ జరపాలని భార్య షేక్ షాహిన్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఆయన తెలిపారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

సూర్య- బిక్కనూర్

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి సింగిల్ విండో



సొసైటీ కార్యాలయ ఆవరణ వద్ద ప్రభుత్వ వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ రాజా గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్వామి, మండల వ్యవసాయ అధికారి శోభ, విస్తీర్ణ అధికారి లత, సొసైటీ సీఈఓ మోహన్ గౌడ్, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు

# శిక్షణ జీవితానికి దిక్సూచి

## - కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డిలో, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో విడివిడిగా సర్టిఫికెట్ కోర్సులు విద్యార్థులకు నిర్వహించి విజయవంతంగా పూర్తి చేశారు. టైలరింగ్ లో వివిధ నైపుణ్యాలను సుమారు 50 మంది విద్యార్థులకు 45 రోజుల శిక్షణ నిర్వహించి నేటి ముగింపు సమావేశంలో సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థులు శిక్షణా నంతరం తమదైన శైలిలో వివిధ వస్త్రాలను కుట్టి ప్రదర్శించడం జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ విద్యార్థిని సంధ్య చేత కుట్టబడిన చొక్కా ధరించి ముగింపు సమావేశంలో పాల్గొని నగదు బహుమతి ఇచ్చి




విద్యార్థిని ప్రోత్సాహించారు. కళాశాలలో ఇక ముందు కూడా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులో మంచి నైపుణ్యాలు పెంపొందించగలమని సూచించారు. కంప్యూటర్ విభాగం వారు నిర్వహించిన ఆఫీస్ ఆటోమేషన్ సర్టిఫికెట్ కోర్స్ లో 55 మంది విద్యార్థులకు 45 రోజుల శిక్షణ పొంది మంగళవారం ముగింపు సమావేశంలో విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ శిక్షణలో విద్యార్థులు కంప్యూటర్ లోని ఎమ్మెస్ వర్డ్, ఎక్సెల్ , పి పి టి,వంటి అంశాలలో తర్ఫీదు పొందారు. ప్రస్తుత పరిస్థితులలో కంప్యూటర్ విద్య అనివారమైనందున, ఇలాంటి శిక్షణలు విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడతాయని, స్వయం ఉపాధిని కల్పిస్తాయని, ఇతరులకు కూడా ఉపాదిని కల్పిస్తాయని ప్రిన్సిపల్ విజయ్ కుమార్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో . అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ విశ్వప్రసాద్, ఐక్యూఎసీ కోఆర్డినేటర్ డాక్టర్ జయప్రకాష్ విమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ శ్రీవల్లి,రాజేందర్, హిందీ సహాయ ఆచార్యులు డాక్టర్ జి. శ్రీనివాసరావు, మానస, పర్విన్, శ్రీలత, శ్రీలత,అఫ్రీన్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య కమ్మర్ పల్లి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని హాసా కొత్తూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ తరుపున నుండి రెండు సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావడం జరిగింది. సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దకు స్వయంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేశారు, లబ్ధిదారుల వివరాలు బోరిగేమ్ వీణ చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గుండెకి సంబంధించిన ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది బోరిగేమ్ విణ రూ.54000 వేల చెక్కును



అందజేశారు మరియు లక్మ రాధ కిళ్లకు సంబందించిన ఆపరేషన్ అవ్వడంతో లక్మ రాధకు రూ. 21000 వేల చెక్కును గ్రామ శాఖ అధ్యక్షుడు తెడ్డు కిరీటి చేతుల మీదుగా అందజేచేశారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ ఇట్టి రూపాయలను బిఆర్ఎస్ పార్టీ తరఫున నుండి మమ్మల్ని ఆపదలో సమయంలో ఆదుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నోముల నరేందర్, మాజీ సర్పంచ్ బక్కురి గోపి, ఎక్స్ ఎంపిటిసి తెడ్డు రాజన్న, గడ్డం భాస్కర్, మెట్పల్లి రాజన్న, కట్ట చిరంజీవి, వెంకటేష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకే వాహనాలతనిఖీ

**- గత మూడు నెలల్లో జిల్లావ్యాప్తంగా 1,19,606 చలాన్లు వేశాం**

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గత మూడు నెలల్లో జరిగిన వాహనాల తనిఖీలలో119606 రోడ్డు నిబంధనలను అతిక్రమించి నడుపుతున్న వాహనాలకు చాలెంజ్ వేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించాలని ఉద్దేశంతో ప్రతిరోజు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ సమయాలలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు ప్రజలందరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తప్పనిసరిగా హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపడాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు అయినప్పటికీ చాలామంది రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటించకుండా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడుపుతు న్నారని వారినందరిని గుర్తిస్తూ అతిక్రమణలకు అనుగుణంగా చాలా రోజులు వేస్తున్నారని గత మూడు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 119606 కలలు వేయడం జరిగిందని లైసెన్స్ నెంబర్ ప్లేట్ లేని కలిగిన నంబర్ తుడిచివేసిన వాహనాలను గుర్తించేందుకు ప్రత్యేక తనిఖీలు చేస్తున్నామని ఇలా పట్టుబడిన వాహనాలు ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు మైనర్ డ్రైవింగ్ ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని అన్నారు పై కట్టిన చర్యలు తీసుకుంటా మన్నారు ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షితంగా వారి Icse ధర్మస్థానాలకు చేరుకోవాలని తద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గించిన వారవుతారని ఆయన అన్నారు. నమోదైన కేసుల వివరాలు డ్రంక్ అండ్ డ్రైవ్ 3026, సెల్ ఫోన్ డ్రైవింగ్ 540విత్అవుట్ నెంబర్ ప్లేట్స్ 3838మైనర్ డ్రైవింగ్49 విత్అవుట్ హెల్మెట్ డ్రైవింగ్ 89936 సిగ్నల్ జంపింగ్ 24ట్రిపుల్ రైడింగ్ 1186విత్అవుట్ డ్రైవింగ్ లైసెన్స్ 3522 రాంగ్ సైడ్ డ్రైవింగ్ 548ఓవర్ స్పీడ్ డేంజరస్ డ్రైవింగ్ 8868స్పీడ్ గన్స్ కేసు కేసులు 8069 జిల్లా వ్యాప్తంగా నమోదయి నట్లు తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలలో ఒక 129 కేసులు నమోదు చేయగా 58 మంది మృతి చెందగా 122 మంది గాయపడ్డట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికైనా ప్రజలందరూ మేల్కొని కామారెడ్డి పట్టణ పోలీసులకు వాహనదారులు సహకరించే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండల కేంద్రంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బొదిరే స్వామి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ చైర్మన్, నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అనంతరావు,జిల్లా కార్యదర్శి బొజా గౌడ్,జిల్లా యువజన ఉపాధ్యక్షులు నాగేంద్ర, బాల్కొండ నియోజకవర్గం యువజన అధ్యక్షులు చరణ్ గౌడ్,మండల యువజన అధ్యక్షులు బద్దం అవినాష్, మహిళ అధ్యక్షురాలు దేశాయి కల్పన, వాక శివప్రసాద్, విక్రం,అరికెల సాయిలు, నాగరాజ్, దొనకంటి కిషన్,జేమ్స్,కిషన్ కేత్ మండల అధ్యక్షులు,దొనకంటి రాజేష్, గంగాధర్,చిన్నారెడ్డి, నితీష్,మాలవత్ రవి,నిచ్చం మహేష్,నిచ్చం మనోజ్ , లింబాద్రి,సతీష్,మల్లేష్, రాకేష్, అరుణ్, శ్రీను,భరత్,రమేష్,నవీన్,విశాల్,విజయ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్, కవితలకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్

**- దాఫేదర్ రాజు,శోభ దంపతులు**

**సూర్య నిజాంసాగర్**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదర్ రాజు కామారెడ్డి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దఫిధార్ శోభలు టిఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్, ఎమ్మెల్సీకల్వకుంట్ల కవిత లకు వారి కూతురి వివాహానికి రావాలని ఆహ్వాన పత్రికను హైదరాబాద్ లో మంగళవారం అందజేశారు. ఈనెల 20న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్యం కన్వెన్షన్ సెంటర్లో మాజీ జడ్పీ చైర్మన్ దంపతుల కూతురి వివాహం జరగనుంది. ఈ వివాహానికి వచ్చి వధూవరులను ఆశీర్వదించాలని వారు కోరారు.

## ఐకెపి అధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం ముత్యంపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి ముత్తేన్న ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోకూడదని,ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ వర్తించేలా రైతులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి,ఎంపీవో శ్రీనివాస్,ఐకెపి ఏపీఎం అనిల్ కుమార్,రైతులు, సీసీలు,వివోలు తదితరులు పాల్గొన్నారు.

## బలమైన గాయం కావడంతో ఒకరి మృతి

**సూర్య రెంజల్**

అతివేగం- అజాగ్రత్త తో ద్విచక్ర వాహనాన్ని నడిపి అదుపు తప్పడంతో ప్రమాదానికి గురైనట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే మంగళవారం మధ్యాహ్నం 1:30 సమయంలో మండలంలోని తాడిబిలోలీ శివారు ప్రాంతంలో నవిపేట్ మండలంలోని నాగేపూర్ గ్రామానికి చెందిన మద్దెల మదారి (41) సంవత్సరాల వ్యక్తి అతివేగం అజాగ్రత్తతో ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ వెళ్లి, వడ్ల బస్తాలకు తగిలి రోడ్డుపై పడి తలకు బలమైన గాయం కావడంతో, చికిత్స కోసం నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించగా, సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారని ఎస్ఐ పేర్కొన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రానికి చెందిన టిఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మహెూ దయ క్లబ్ సభ్యులు ఈఎం గంగా ధర్ గత కొద్ది రోజులుగా అనారో గ్యంతో బాధపడుతూ మంగళ వారం ఉదయం మృతి చెందా డు. విషయం తెలుసుకున్న మహెూదయ క్లబ్ పాలకవర్గ సభ్యులు మృతుడి ఇంటికి చేరుకొని పార్థవ దేహం పై పూలమా లలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ?10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అధ్యక్షులు మోస్రా సాయరెడ్డి మాట్లాడుతూ. తెల్లని వస్త్రాలు ధరించి ఎప్పుడు హుందాగా ఉండే ఈఎం గంగాధర్ మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని, మండలంలో ఎనలేని సేవలు అందించాడని ఆయన సేవలను స్మరించుకున్నారు. అతని ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భవంతి గోవర్ధన్, రాజేందర్ కుమార్ గౌడ్, డాంగే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నంద రమేష్

**సూర్య- బిక్కనూర్**



జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూ టర్ నంద రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా తన నియామకానికి సహకరిం చిన తోటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

## గొట్టుముక్కలలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ర్యాలీ

**సూర్య మాక్లూర్**




మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం పాదయాత్ర చేసి జెండా ఆవిష్కరణ నిర్వహించారు. జై బాపు జై భీమ్ జై సంవిదాన్ లో భాగంగా ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ అశోక్,మాజీ చైర్మెన్ దయాకర్ రావు,కాంగ్రెస్ నాయకులు రాము,మోతె రాజేశ్వర్,దారం ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలో కామారెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తి అదృష్టమైనట్లు మంగళవారం ఎస్సై బి. రాము తెలిపారు. వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లం క్యాంప్ గ్రామానికి చెందిన బానోత్ సురేష్ వయసు 36 ఉపాధి నిమిత్తం ఏర్గట్లకి వచ్చాడు. గత శనివారం నుండి కనిపించడం లేదని అతని అన్న ఏర్గట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. ఆచూకీ లభిస్తే 8712659869 నంబర్ కి కాల్ చేసి వివరాలు తెలుపవలసిందిగా ఎస్ఐ తెలిపారు

# అధ్యక్ష పీఠం ఎవరికి దక్కే నో

**సూర్య వేల్పూర్ /ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ న్యాయవాద బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష పీఠం ఎవరికి దక్కుతుందని ఉత్కంఠ నెలకొంది. గత పది సంవత్సరాల నుండి అనుభవం ఉన్న సీనియర్ న్యాయవాదులు రాజకీయంగా అనుభవముండి పోటీల్లో గెలుపొంది బార్ అసోసియేషన్ ని అభివృద్ధి పథంలో నడిపించారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా పోటీలో ఉన్న అభ్యర్థులు బార్ అసోసియేషన్ లో ఉన్న సమస్యలను లేదా న్యాయవాద సమస్యలను తీర్చే విధంగా ప్రయత్నాలు కొనసాగించి తమ వంతు అభివృద్ధిని చేశారు. ప్రస్తుతం 2025 సంవత్సరంలోని అధ్యక్ష పీఠం ఎవరికి దక్కుతుందని ఉత్కంఠ గా మిగిలింది. అధ్యక్ష పదవికి పోటీల్లో ఈసారి విజయలక్ష్మి, జక్కుల శ్రీధర్, కోనేరు, పోటీలో ఉండగా వీరి ముగ్గురిలో ఎవరిని అధ్యక్ష పీఠంపై కూర్చోబెడతారనేది సందిగ్ధత నెలకొంది. ఇందులో ఒక్కోరు ఒక్కో విధంగా న్యాయవాద వృత్తిలో రాణిస్తూ ఉన్నప్పటికిని ముఖ్యంగా విజయలక్ష్మి తనదైన శైలిలో పేద ప్రజలకు న్యాయం కోసం పోరాడిన పటిమగల మహిళా న్యాయవాదిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించింది. విజయలక్ష్మిని బారసోసియేషన్ లో మరో పేరుగా ఝాన్సీ లక్ష్మీబాయి గా పిలుస్తారనేది నానుడి. ఇప్పటి వరకు అధ్యక్ష పీఠం అధిరోహించిన వారిలో అందరూ పురుషులే ఈసారి ఏకంగా అధ్యక్ష పీఠానికి మహిళా మణి పోటీలోకి రావడం వకింత ఆశ్చర్యానికి కలగజేస్తుంది. ఒకపక్క ఈమెకు పోటీగా ఉన్న జక్కుల శ్రీధర్ న్యాయవా ద వృత్తిలో రాణిస్తూ బార్ అసోసియేషన్ కి తమ వంతు సేవలు అందిస్తానని పోటీలోకి వచ్చి అధ్యక్ష పీఠం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మూడో వ్యక్తిగా కోనేరు



గత ఐదు సంవత్సరాల నుండి చిన్న పదవుల నుండి ఎన్నిక కాగా ఇప్పుడు నేను అనుభవం ఉన్న వ్యక్తిని అని అధ్యక్ష పీఠానికి నామినేషన్ సమర్పించి తనదైన శైలిలో ముందుకు వెళుతున్నాడు. వీరు ముగ్గురు కూడా అధ్యక్ష పీఠానికి ఎవరి ప్రయత్నం వారు చేస్తున్నారు. అయితే ఈ ఎన్నికల్లో ప్రధానంగా మహిళా మణి విజయలక్ష్మి గెలుపు అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే పేదల పక్షాన నిలబడిన మహిళగా అలాగే న్యాయవాదుల్లో అందరిలో పెద్దవారికి చెల్లిగా చిన్నవారికి అక్కగా ఎంతో కలివిడిగా ఉండే మనస్తత్వం కలదని న్యాయవాదుల్లో ఉన్న అభిప్రాయం. కావున ఈసారి అధ్యక్ష పీఠం మహిళా మహినికే దక్కే అవకాశం ఉందని న్యాయవాదులు గుసగుసలాడుతున్నారు.

## నగర పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టండి - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నాందేవాడ, హమాల్ వాడి 35,36 డివిజన్లో లిఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్సిపల్ కమిషన్ కి పలు సూచనలు చేయడం జరిగింది.నగరంలో డ్రైనేజీ సమస్య కీలకంగా మారిందని మున్సిపల్ సిబ్బంది నిత్యం డ్రైనేజీ పూడికలు తీయాలని అవసరం ఉన్న చోట డ్రైనేజీ కాలువలు పునః నిర్మాణం చేపట్టాలని ఇందూర్ కార్పొరేషన్ ను పారిశుధ్యంలో రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టే విదంగా మున్సిపల్ అధికారులు & సిబ్బంది



బాధ్యతయుతంగా పని చేయాలన్నారు.నగరంలో వీధి ద్వీపాలు కోరత పెద్దమొత్తంలో ఉందని వీలైనంత త్వరగా నగరంలో వీధి ద్వీపాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.నాందేవాడ, హమాల్ వాడి 35,36 డివిజన్లో ఉన్న పట్టణపకృతి వనాలు అధ్వణమైన స్థితిలో ఉన్నాయని వాటిని సుందరికరణ చేసి పార్క్ నిర్మాణం చేసి నగర వాసులకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని సూచించారు.నగర వాసులకు మౌలిక సౌకర్యాల కల్పనలో ఎటువంటి లోటుపట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ EE మురళి మోహన్ రెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమీషనర్ జయకుమార్,Dy. EE సుదర్శన్ రెడ్డి, షాజీద్ అలీ,AE పావని, కార్పొరేటర్స్ ఎర్రం సుధీర్, మాస్టర్ శంకర్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం - డిఇఓ

**సూర్య- బిక్కనూర్**

రేపటినుండి 9వ తరగతి వరకు జరగనున్న వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాధి కారి రాజు చెప్పారు. మంగళవారం మండల కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని పరీక్షలు రాయాలని సూచించారు. పాఠశాలలలో విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో వార్షికోత్స వాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఎంఈఓ రాజ గంగారెడ్డి మాట్లాడుతూ పీఎంశ్రీ కార్యక్రమంలో భాగంగా పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, సెక్టోరియల్ అధికారులు వేణుగోపాల్, రమణ రావు, నాగేందర్, రమేష్ కుమార్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నర్వలో రసవత్తరంగా కొనసాగిన కుస్తీ పోటీలు

**సూర్య నిజాంసాగర్**

మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో కుస్తీ పోటీలు మంగళవారం రసవత్తరంగా కొనసాగుతాయి. ఈ కుస్తీ పోటీల్లో జిల్లా నుండే కాకుండా, పక్క జిల్లాల నుండి మల్లయోధులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొ ందిన విజేతలకు బహుమతిగా డబ్బులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గొట్టం నరసింహులు, గొల్ల గోపాల్, రాములు, గొల్ల రాజు రాజేశ్వర్ గౌడ్, సతీష్ దొర, బాల్ రాజ్ లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీరన్న గుట్టలో ఐడిసిఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య రెంజల్**

రైతులు ఆరుగాలం పండించిన పంటను దళారులకు విక్రయించి, మోసపోవద్దని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ సూచిం చారు. మండలంలోని వీరన్న గుట్ట లో ఐడిసిఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రైతులకు మద్దతు ధరను కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, రైతులు పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. మహిళా సమైక్య సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో గ్రామాలలోని రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. మద్దతు ధరను ఏ గ్రేట్ రకానికి 2320 రూపాయలు, సన్న రకానికి 2300 రూపాయలను ఇవ్వడం జరుగుతుం దని, కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో కొనుగోలు చేసిన వడ్ల కు బోనస్ ను కూడా ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గణేష్ నాయక్, అశోక్ సెట్, నాయకులు సాయ రెడ్డి, వినోద్, రామ్ చందర్,బు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు ఉన్నారు.

## పీఎం విశ్వకర్మ కిట్లు అందజేత

**సూర్య రెంజల్**

పీఎం విశ్వకర్మ పథకంలో దరఖాస్తులు చేసుకొని ట్రైనింగ్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు కిట్లను అందజేసినట్లు నాయకులు బుజ్జి, ముఖిద్ లు తెలిపారు. మంగళవారం మండలం లోని పేపర్ మిల్ గ్రామంలో ఈ సేవలో కేంద్రంలో గత కొన్ని నెలల క్రిందట సుమారు 200 మంది పీఎం విశ్వకర్మ యోజన పథకంలో నమోదు చేసుకోవడం జరిగిందని అందులో సుమారు 70 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరగక వారికి చేతివృత్తుల పనులు చేపట్టుకునేందుకై పోస్ట్ ఆఫీస్ ద్వారా మరియు నవత ట్రాన్స్పోర్ట్ ద్వారా పని చేసుకునేందుకై సామాగ్రి అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరాజ్, ఆవేజ్, బషీర్, అజాస్,నసీర్, జుబేర్ తదితరులు ఉన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన - కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సంద ర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రి యలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి లో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ యాత్ర

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని వడ్డేపల్లి గ్రామ ంలో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవి ధాన్ అభియాన్ పేరిట గ్రామంలో ని వీధుల గుండా ర్యాలీ నిర్వహిం చారు. ర్యాలీలోభాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు ప్రజాపండరి, ఉపసర్పంచ్ బొజ్జ అంజయ్య, మాజీ విద్యా కమిటీ చైర్మన్ షేక్ ముజీబ్, సాలె నరేష్, మోహన్ రెడ్డి, బాబా గౌడ్ రవీందర్ గౌడ్, గాండ్ల పండరి, సమీర్, కృష్ణ, సాయిలు లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1978-79 సంవత్సరపు 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకే చోటుకు చేరుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమ స్నేహితుడు పురం రాజమౌళి పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గౌరీ శంకర్, లక్ష్మీనారాయణ, రమేష్ పూర్వ విద్యార్థులున్నారు

## విద్యుత్ సరఫరా లో అంతరాయము - ఏడీఈ, చంద్ర శేఖర్.

**సూర్య- మోపాల్**

నిజామాబాద్ నగరంలోని వినాయకనగర్, సబ్ స్టేషన్ పార్దిలో రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయము ఏర్పడుతుందని ఏడీఈ చంద్ర శేఖర్ తెలిపారు. ఇందులో బాగాంగా పద్మ నగర్, రోడ్డు నెంబర్ వన్, హనుమాన్ నగర్, యాదగిరి బాగ్, త్రిమూర్తి వెనకాల గల్లీ, కోట గల్లీ, నకాష్ గల్లి, సదుల్ల దర్గా, ఆర్య సమాజ్, సిర్నాపల్లి గడి, ప్రాంతాల్లో కరెంట్ ఉండదని అన్నారు. అలాగే దొబిగాట్, గిసంగి కాలనీ, తెలంగాణ తల్లి,విగ్రహం, భీమారాయ టెంపుల్, 100 ఫిట్ రోడ్, ఆకుల పాపన్న రోడ్డు, గణేష్ కాలనీ, అశోక అపార్ట్మెంట్, సాయి కృష్ణ నగర్, కాశి నగర్,ప్రాంతాల్లో ఉదయం 9.30 గంటలనుండి 12.30వరకు అంతరాయము ఉంటుందని పెర్కన్నారు.విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**సూర్య మోర్తాడ్**

పేద ప్రజల పెన్నిధి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మోర్తాడ్ లో జరుపుకోవడం ఆనందంగా ఉందని జిల్లా కార్యదర్శి గిర్మాజి గోపి అన్నారు. మండల కేంద్రంలో మానాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గిర్మాజి గోపి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొని జన్మదిన వేడుకలను కన్నుల పండుగలా జరుపుకున్నారు. అనంతరం గోపి మాట్లాడుతూ మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రారంభం నుండి పేద నిరుపేదల సంక్షేమం వారి అభివృద్ధి పైనే దృష్టి పెట్టడం వల్లే ఈనాటికి పేదల గుండెల్లో మరిచిపోలేని ముద్ర వేసుకున్నాడని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏ ప్రాంతానికి వెళ్లిన మోహన్ రెడ్డి కి ప్రతి ఒక్కరు నిరాజనాలు పలుకుతారని స్పష్టం చేశారు. అందుకే ప్రజల మన్ననాలు పొందిన మోహన్ రెడ్డి ఎప్ప టికి, ఇప్పటికి దిన దిన అభివృద్ధి చెందుతూ, కాంగ్రెస్ పార్టీ ఆశయం కోసం కష్టపడుతూ పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకునే ఏకైక నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రబాబు, గుండేటి భూమారెడ్డి, ఆడెపు గంగ ప్రసాద్, జక్కం అశోక్, పుప్పాల అశోక్, తోపారం నీరజ్, రాజేశ్వర్, చొక్కాయి గంగారెడ్డి, గిర్మాజీ గంగాధర్, మనోజ్, నజీర్, సతీష్, రవి, రాజ్ కుమార్, సుధీర్, కొమిరే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.